క్లుప్తంగా

వైద్యశిబిరం



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని గురిజాల గ్రామ పంచాయతీ ఆవరణలో బాల వికాస ఆధ్వర్యంలో ప్రతిభ ఆస్పత్రి వారు మంగళవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని సర్పంచ్ గోడిశాల మమత సదానందం ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజమౌళి, బాలవికాస కోఆర్డినేటర్ రజిత,, దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు ప్రారంభం



నల్లబెల్లి : మండలంలోని నారక్కపేట గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణ పనులను సర్పంచ్ వక్కల మల్లమ్మ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం కింద రూ.20 లక్షల నిధులతో ఈ పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ విజయలక్ష్మి, ఉప సర్పంచ్ రమేష్, పంచాయతీ కార్యదర్శి రహీం , పీఆర్ వర్క్ ఇన్‌స్పెక్టర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం



నర్సంపేట : అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని నర్సంపేట పట్టణంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వయోవృద్ధులు పట్టణంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు ఎర్ర జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. వేధింపులకు గురవుతున్న వయో వృద్ధులను కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎం. లక్ష్మణ్‌బాబు, కోదాటి వీరస్వామి, భూపాల్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్

మామునూరు: విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకుని క్రమశిక్షణతో చదివితే ఉజ్వల భవిష్యత్ సొంతమవుతుందని వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ నర్సింహారెడ్డి, సోలార్ ఎనర్జీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రాజీవ్‌కుమార్ అన్నారు. బీటెక్ మొదటి సంవత్సరంలో ప్రవేశ పొందిన విద్యార్థులకు ఖిలా వరంగల్ మండలం బొల్లికుంట ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల సెక్రటరీ డాక్టర్ దేవేందర్‌రెడ్డి అధ్యక్షతన ఓరియంటేషన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో డైరెక్టర్ వాణిదేవి, వాహినిదేవి, ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రకాశ్, ప్రసాద్‌రావు, తిరుపతిరావు, డీన్ ఎస్‌ఎస్‌వీఎస్ శర్మ, శశిధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఆదర్శం నర్సంపేట

- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో పలువురు చేరిక

నర్సంపేట : బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్నారని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం చెన్నారావుపేట మండలం పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు, సభ్యులు, క్లస్టర్ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నర్సంపేట పట్టణంలోని 12వ వార్డుకు చెందిన మాడిశెట్టి రమేష్‌కు రూ.90వేల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.



ఖానాపురం : పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

ఖానాపురం : అభివృద్ధిలో నర్సంపేట నియోజకవర్గం ఆదర్శంగా నిలుస్తోందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని వివిధ పార్టీలకు చెందిన 75కుటుంబాలు ఎమ్మెల్యే పెద్ది సమక్షంలో సోమవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యేలుగా గెలిచిన నాయకులు ఏపాటి అభివృద్ధి చేశారో ప్రజలకు తెలియజేయాలన్నారు. ఒక్క సారిగా ఎమ్మెల్యేగా గెలిచి రూ.40కోట్లతో మున్నేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. వడగళ్ల వానతో నష్టపోయిన రైతులకు రూ.6కోట్ల 44లక్షల పరిహారాన్ని విడుదల చేయించామని, ఈనెల 25నుంచి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. నర్సంపేటలో జరిగిన అభివృద్ధిపై కనీసం పత్రిక సమావేశం పెట్టే ప్రతిపక్ష నాయకుడే లేరన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు లేవని, కేవలం ముఖ్యమంత్రి పక్షమే సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

నెక్కొండ : రాష్ట్ర స్థాయి టార్గెట్ బాల్ పోటీలకు తమ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని ఆర్డీఎఫ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ సీహెచ్. చేరాలు తెలిపారు. మండలంలోని రెడ్లవాడ రూరల్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ (ఆర్డీఎఫ్) పాఠశాలలో సోమవారం ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఈ నెల 20న నర్సంపేటలో నిర్వహించిన టార్గెట్ బాల్ పోటీల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు మూడు ముఖేష్, మాలోత్ రాజశ్రీ, బానోత్ కిరణ్ ఉత్తమ ప్రతిభ చాటి, రాష్ట్ర స్థాయి పోటీలు ఎన్నిక కావడం గర్వకారణమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ బాబురావు, ఉపాధ్యాయులు నగేష్, విజేందర్, పీఈటీ జాటోత్ నాగేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి



కేక్ కట్ చేస్తున్న గౌడ సంఘం బాధ్యులు

నల్లబెల్లి : నాలుగు దశాబ్దాల క్రితమే బహుజనులను ఏకం చేసి రాజ్యాధికారం సాధించిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తిని ప్రతీ ఒక్కరు కొనసాగించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో మోకు దెబ్బ ఆధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పాపన్న చిత్ర పటానికి ఆయన పూల మాల వేసి నివాళులర్పించారు. నాయకులు గొపగాని వెంకటేశ్వర్లు, కందుల శ్రీనివాస్, పెరుమాళ్ల రాజు కుమార్, మదెదల సాంబయ్య, పంజాల వెంకట్, మచ్చిక రవిందర్, తడుక అశోక్, ఏరుకొండ సదానందం తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో విఫలం

నర్సంపేట : విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ ఆరోపించారు. ఈ మేరకు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శివరాత్రి అనిల్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ 1,200మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం నేడు కుటుంబ పాలన సాగుతోందన్నారు. బంగారు తెలంగాణ పేరుతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నారని తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గతంలో ఐదు రోజుల పాటు 386కిలో మీటర్లు సైకిల్ యాత్ర నిర్వహించి వివిధ రకాల సమస్యలను అధ్యయనం చేశామని తెలిపారు. ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఈఓ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి శివరాత్రి ప్రశాంత్, నాయకులు ప్రవీణ్, రవితేజ, తరుణ్, రాజేందర్, పరమేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు

కాంగ్రెస్ పార్టీలో చేరిక



ఐనవోలు : ఐనవోలు మండలానికి చెందిన పలువురు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం హైదరాబాద్‌లోని రేవంత్‌రెడ్డి నివాసంలో వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ నమిండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండలానికి చెందిన రాయపురం సాంబయ్య, ఐనవోలు 1 వార్డు సభ్యురాలు లలిత వెంకట నారాయణ, 13వ వార్డు సభ్యురాలు బుర్ర మమత సతీష్, మాజీ ఉప సర్పంచ్ మామునూరి నర్సయ్య, జనసేన మండల అధ్యక్షుడు ఎండీ రహీంఖాన్‌తో పాటు సుమారు 200 మంది ఏకలవ్య సంఘం, వివిధ సంఘాల నాయకులకు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినట్లు మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ తెలిపారు. మండల నాయకులు రేవంత్‌రెడ్డికి ప్రఖ్యాత ఐనవోలు మల్లన్న చిత్రపటంతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కమిటీ ఎన్నిక

కాజీపేట అర్బన్: హనుమకొండ న్యూశాయంపేటలోని భీమ్ మాల పాదుపు, పరపతి పరస్పర సహాయ సహకార సంఘం నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. సోమవారం నిర్వహించిన ఎన్నికల్లో 476 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. సంఘం నూతన కమిటీ అధ్యక్షుడిగా సిరిమిల్ల సారంగం, ఉపాధ్యక్షుడిగా మేదరి సారంపాణి, ప్రధాన కార్యదర్శి పాదుగుల నర్సయ్య, కోశాధికారిగా మల్లం రాజ్‌కుమార్, సహాయ కార్యదర్శిగా కాందారి రాజమౌళి, డైరెక్టర్లుగా పరమల్ల కృష్ణస్వామి, గద్ద వెంకటేశ్వర్లు, ఆకేశ్వరపు సురేందర్‌ను ఎన్నుకున్నారు.

పాత సమస్యలే పునరావృతం

- మండల సభలో విజ్ఞప్తి చేసినా పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం
- అధికారుల పనితీరుపై ప్రజా ప్రతినిధుల ఆగ్రహం

పర్వతగిరి : గతంలో లేవనెత్తిన సమస్యలే నేటికీ పరిష్కారం కాలేదు.. వాటిని పలుమార్లు సభల్లో పునరావృతం చేసినప్పటికి ఫలితం లభించడం లేదు. సోమవారం అధికారుల పనితీరుపై గతంలో పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేసినప్పటికీ మండల సర్వసభ్య సమావేశం పట్టించుకోలేదని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల సభలో వాపోయారు. గత సర్వసభ్య సమావేశంలో విద్యుత్ ఏఈలు, పీఆర్ ఏఈతో పాటు పలు శాఖలకు సంబంధించిన మండల అధికారుల పనితీరును సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల సభలో ఎండగట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశాలు పేరుకే జరుగుతున్నాయని, సభ దృష్టికి పలు సమస్యలు తీసుకువచ్చినప్పటికి వాటిని పరిష్కరించడంలో ప్రభుత్వ యంత్రాంగం పూర్తిగా విఫలమైందని అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు తెలియజేశారు. ఈ మేరకు సోమవారం ఎంపీపీ లూనావత్ కమలపంతులు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించగా సమావేశానికి ముఖ్య అతిథిగా జెడ్పీటీసీ బానోత్ సింగ్‌లాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గతంలో పరిష్కరించని సమస్యలపై నిలదీశారు. పలుమార్లు సభ దృష్టికి పలు సమస్యలు తీసుకువచ్చిన ఆవే సమస్యలు పునరావృతం కావడం సభకు విలువ లేకుండా పోతోందని వాపోయారు. సమావేశంలో ప్యాక్స్ చైర్మన్‌లు మనోజ్‌గౌడ్, దేవేందర్, వైస్ ఎంపీపీ రాజేశ్వర్‌రావు, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ సర్వర్, రైతుబంధు కో ఆర్డినేటర్ శ్రీనివాస్, తహసీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీఓ చక్రాల సంతోష్‌కుమార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు,జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు

వేగవంతంగా పనులు పూర్తి చేయాలి



మాట్లాడుతున్న కమిషనర్ జోనా

వర్ధన్నపేట : మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ జోనా, చైర్ పర్సన్ ఆంగోత్ అరుణ అన్నారు. సోమవారం వర్ధన్నపేట మున్సిపల్ పరిధిలో టీయూఎఫ్ఐడీసీ నిధులతో చేపట్టిన దోబీ ఘాట్లు, వైకుంఠధామాలు, మినీ కమ్యూనిటీ హాళ్లు, మున్సిపల్ భవన నిర్మాణపు పనులను సందర్శించి పరిశీలించి సంబంధిత అధికారులకు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్ధన్నపేట మున్సిపాలిటీని అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలపాలనే ఆలోచనతో ఎమ్మెల్యే అరూరి రమేశ్ భారీగా నిధులు మంజూరు చేయించారన్నారు. అభివృద్ధిపనులు నత్తనడకన సాగుతున్నాయని వాటిని వేగవంతం చేయడానికి పనులను పరిశీలించడం జరిగిందన్నారు. సందర్శనలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

పోరాటాలతోనే సమస్యల పరిష్కారం

నర్సంపేట : పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారమవుతాయని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు హనుమకొండ శ్రీధర్ అన్నారు. ఈ మేరకు నర్సంపేట మున్సిపల్ పరిధిలో సోమవారం 50మంది కార్మికులు బీఆర్‌టీయూ నుంచి సీఐటీయూలో చేరారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ.. నర్సంపేట మున్సిపల్‌లో పని చేస్తున్న కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. 150మంది కార్మికులు ఉంటే కొంత మందికి జీతాలు వేసి మరికొందరికి ఆపడం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యలు పరిష్కరించే విధంగా మున్సిపల్ పాలకవర్గం, అధికారులు చర్యలు తీసుకోవాలని లేదా సీఐటీయూ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సీఐటీయూలో చేరిన వారిలో మాదాసి కొమురయ్య, దండం ఈశ్వరయ్య, బరిగెల మోహన్, బరిగెల సాంబయ్య, గన్నారపు మల్లయ్య, తప్పెట్ల సాంబయ్య, మడికొండ యుగేందర్, దామర కమలాకర్, బొచ్చు రాము, చిన్నపెల్లి లలిత, మైసి సురేష్, బొటికి మధు, తడుగుల సూరయ్య, చింత శీను, పుట్ట రాజాతో పాటు పలువురు చేరారు.



సీఐటీయూలో చేరిన మున్సిపల్ కార్మికులతో నాయకులు

పోస్టర్ల ఆవిష్కరణ

విద్యారణ్యపురి: తెలంగాణ ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్‌లో ఈ విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈమేరకు సంబంధించిన వాల్‌పోస్టర్లను హనుమకొండలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఓపెన్ స్కూల్ ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ మురాల శంకర్‌రావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యలో చదువు మానేసిన వారికి ఓపెన్ స్కూల్ ఓ వరం లాంటిదని అన్నారు. అపరాధ రుసుంతో ఈనెల 31వరకు అడ్మిషన్లు పొందవచ్చని వివరించారు. లక్ష్మీకాంత్, రత్నాకర్, అవినాష్, స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి



సంగెం: కుంటపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు



ఖానాపురం : ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



చెన్నారావుపేట: పుట్టలో పాలు పోస్తున్న భక్తులు



గీసుకొండ : మండలంలోని ప్రసిద్ధ నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో సోమవారం నాగుల పంచమిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చి స్వామివారిని దర్శించి మొక్కులు చెల్లించారు. అర్చకులు సుముద్రాల సుదర్శనాచార్యులు, శ్రీహర్ష శరవణ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ భీమగాని సౌజన్య దంపతులు ప్రత్యేక పూజలను నిర్వహించి స్వామివారికి మొక్కులు సమర్పించారు. ఆలయ కమిటీ చైర్మన్ మాచినపెల్లి బాబూరావు, భక్తులు పాల్గొన్నారు.



గీసుకొండ: పూజ చేస్తున్న ఎంపీపీ భీమగాని సౌజన్య, భక్తులు

ఘనంగా శివాలయంలో పూజలు

ఖానాపురం : మండల వ్యాప్తంగా నాగుల పంచమి వేడుకలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. మండలంలోని ధర్మారావుపేటలో గల శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

శ్రావణ సోమవారం ప్రత్యేక పూజలు

సంగెం : శ్రావణ మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకుని మండలంలోని కుంటపల్లి రామలింగేశ్వరస్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు.

శ్రీ సిద్ధేశ్వరాలయంలో..

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని శ్రీసిద్ధేశ్వరాలయంలో సోమవారం నాగుల పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట: బాణసంచా కాల్చుతున్న నాయకులు



నర్సంపేట రూరల్: సంబురాల్లో నాయకులు



నల్లబెల్లి: టపాసులు కాల్చుతున్న సారంగపాణి



బీఆర్ఎస్ నాయకుల సంబురాలు

సీఎం కేసీఆర్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించడంతో సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు బాణసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా పెద్ది సుదర్శన్‌రెడ్డి, పాలకుర్తి నియోజకర్గ అభ్యర్థిగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా చల్లా ధర్మారెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా అరూరి రమేష్ పేర్లను ప్రకటించడాన్ని హర్షిస్తూ మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం పలువురు ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు.

- సాక్షి నెట్‌వర్క్



నర్సంపేట: పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద సంబురాలు చేసుకుంటున్న బీఆర్‌ఎస్ నాయకులు



రాయపర్తి: స్వీటు తినిపిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



సంగెం: సంబురాల్లో బీఆర్‌ఎస్ శ్రేణులు



వర్ధన్నపేట: క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



నెక్కొండలో..



గీసుకొండ: కొనాయమాకుల వద్ద..



సంగెం: శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



పర్వతగిరి: మహిళలు తమ కాళ్లపై తాము నిలబడి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఆపరేషన్ మేనేజర్ మంగళపర్తి రమేశ్ అన్నారు. ఈమేరకు మండలంలోని చింతనెక్కొండలో సోమవారం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒకేషనల్ కుట్టు మిషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చింతనెక్కొండ గ్రామస్తులైన మేడవరం అరుణ, మేడవరం రేణుక, ఉష, మేడవరం లక్ష్మణ్ విదేశాల్లో స్థిరపడి గ్రామంపై మక్కువతో ఇక్కడున్న గ్రామాలు, గ్రామంలోని మహిళలు ఆర్థికంగా పరిపుష్టి చెందాలన్న ఆలోచనతో ఈశిక్షణ కేంద్రానికి కుట్టు మిషన్ సహృదయంతో అందజేశారన్నారు. కార్యక్రమంలో గటిక సృజన, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ శ్రీను, మహేశ్, కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్ ట్రైనర్ పూజారి ఏకలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.